# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 187 | వరంగల్ | మంగళవారం, 14 ఏప్రిల్ 2026 | పేజీలు : 02




హెచ్ మార్ట్ సూపర్ మార్కెట్ ప్రారంభం | 2



## చిన్నారులకు సీపీ స్నేహ హస్తం

**హనుమకొండ, పాలకుర్తి వాణి:** అరైవ్ ఆలైవ్ కార్యక్రమములో భాగంగా ఎల్కతుర్తి మండలం చింతల్ పల్లి గ్రామ సభకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్కూల్ బస్ లో వెళ్ళుతున్న విధ్యార్థులు ఒక్కసారిగా బస్ కిటికీ ద్వారం నుండి పోలీస్ కమిషనర్ తో కరచాలనం కోసం చేయి అందించారు. ఆయా చిట్టి చేతులను ముందుకు చాచగా పోలీస్ కమిషనర్ సైతం వెంటనే స్పందించి చిన్నారులకు కరచాలనం చేస్తూ ముందుకు వెళ్లారు. విధ్యార్థులు ఒక్కసారిగా కేరింతలతో బస్ లో సందడి చేశారు.

## నేషనల్ హైవేస్ అంబులెన్స్ ప్రారంభం

- **ప్రాణ రక్షణలో కీలక అడుగు**
- **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**పాలకుర్తి వాణి, జనగామ :** 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ - అలైవ్" కింద రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా నేషనల్ హైవేస్ (యాదాద్రి వరంగల్ ఎన్హెచ్ 163) అధ్వర్యంలో ఆధునిక సదుపాయాలతో కూడిన నూతన అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో చేపట్టిన కార్యక్రమంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నూతన అంబులెన్స్ కు జెండా ఊపి ప్రారంభించారు.ఈ అంబులెన్స్ ద్వారా జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాల సమయంలో గాయపడిన వారికి తక్షణమే అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వీలు కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల సమయంలో "గోల్డెన్ అవర్" లో అందించే వైద్య సేవలు ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కొత్త అంబులెన్స్ ఆధునిక వైద్య పరికరాలతో సన్నద్ధంగా ఉండి, ప్రమాద బాధితులను సమీప ఆసుపత్రులకు వేగంగా తరలించేందుకు ఉపయోగపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎన్హెచ్ఏఐ పీడీ భరద్వాజ్, ఆర్టీవో శ్రీనివాస్ గౌడ్, ఆర్టీఏ సభ్యులు చిలువేరు అభి గౌడ్, ఇతర సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు, పోలీసు, ఎన్హెచ్ఏఐ సిబ్బంది పాల్గొన్నారు.




WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# ప్రజావాణి ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

■ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ, పాలకుర్తి వాణి :** సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 258 ఆర్జీలను స్వీకరించారు.లింగాల ఘనపురం మండలం, జీడికల్ గ్రామానికి చెందిన మాధవి, తన భర్తకు హార్ట్ స్ట్రోక్ తో పక్షవాతం రాగా, పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోని.. మెరుగైన వైద్యం అందించి తమను ఆదుకోవాలని వినతి పత్రం సమర్పించింది. అక్కడికక్కడే కలెక్టర్ వెంటనే స్పందించి, ఆయన త్వరగా కోలుకునేందుకు మందులు ఇప్పించారు. బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సలేంద్రి సత్తయ్య, వయసు 73 ఏళ్లు, తనకు గత రెండు సంవత్సరాల క్రితం ఆసరా గుర్తింపు కార్డు ఇవ్వడం జరిగిందని, కానీ ఎటువంటి పింఛను రావడం లేదు అని, కావున వృద్ధాప్య పింఛను ఇప్పించగలరని కోరుతూ దరఖాస్తు చేసియున్నారు. తరిగొప్పుల మండలం, బొత్తలపర్రె గ్రామానికి చెందిన భూక్య లక్ష్మీ, తనకు బొంతగట్టు నాగారం గ్రామ రెవెన్యూ పరిధిలో 20 గుంటల భూమి కలదని, ఆ భూమిని పట్టా పాస్ బుక్ లోకి ఎక్కించగలరని ఆర్జీ ద్వారా కోరారు. దేవరుప్పుల మండలం, స్థానిక నివాసి అయిన ఆకల యాదగిరి, తనకు ఎటువంటి స్థిరాస్తులు లేవని, చాలా నిరుపేద కుటుంబం అని, తనకు 2022లో ఆక్సిడెంట్ అయ్యి రెండు కాళ్లు పనిచేయడం లేదని, ఈ విషయమై రేషన్ బియ్యం ఇప్పించుట కొరకు వినతి ఇవ్వనైనది.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా పాలకుర్తి మండలం ఇరవెన్ను లో గ్రామ సర్పంచ్ గాదరి కుమార్ స్వామి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడారు. గ్రామం లో ఉన్న రోడ్డు కు ఇరువైపుల ఉన్న చెట్లను తొలగిస్తానని, రోడ్ల పై ఉన్న గుంతలను పూడ్చుతానని,అలాగే యువకులు, గ్రామ ప్రజలు తప్పని సరిగా హెల్మెంట్ ధరించాలి,మద్యపానం చేసి వాహనం నడపరాదు,తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని , రోడ్డు భద్రత నియమాలు ప్రతీ ఒక్క గ్రామ పౌరుడు పాటించాలని ప్రతిజ్ఞ చేయించి అలాగే సభా ప్రాంగణం లో యువకునికి హెల్మెంట్ ఇచ్చి ఆదర్శవంతంగా నిలిచారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,యువకులు అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండలంలో రాఘవాపురం, బొమ్మెర, పెద్దతండా బి, కోతుల బాధ, దుబ్బ తండాsp, పెద్ద తండా m,గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య మంజుల భాస్కర్ నాయక్, వైస్ చైర్మన్ మల్లారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ధాన్యాన్ని మధ్య దళాలకు విక్రయించి మోసపోవద్దని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లు నల్ల పద్మ నాగిరెడ్డి, జిట్టబోయిన రమ్య ప్రశాంత్, లకవత్ తిరుపతి, అపావత్ మంజుల నరేష్, సామ మల్లయ్య, పాలకుర్తి ఏపిఎం కారు పోతుల వెంకటేశ్వర్లు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు,విరమనేని యాకాంతరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు రవి నాయక్, అనిల్ నాయక్, అత్తిరామ్ నాయక్, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, సీసీలు అనురాధ, శోభ, ఉమా.SLN ఫంక్షన్ హాల్ మేనేజర్ వినయ్,AEO రాధిక gpo సా వివోఏలు,మహిళలు,రైతులు పాల్గొన్నారు.



## హెచ్ మార్ట్ సూపర్ మార్కెట్ ప్రారంభం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :**

జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్ మార్ట్ సూపర్ మార్కెట్ను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో ఇలాంటి సూపర్ మార్కెట్ ప్రారంభం కావడం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. రోజువారీ అవసరాలకు సంబంధించిన అన్ని సరుకులు ఒకే చోట అందుబాటులో ఉండటం వల్ల ప్రజలకు సమయం, శ్రమ ఆదా అవుతుందని తెలిపారు. వ్యాపార రంగంలో కొత్తగా అడుగుపెడుతున్న నిర్వాహకులకు అభినందనలు తెలియజేసిన ఆమె, నాణ్యమైన ఉత్పత్తులు సరసమైన ధరలకు అందించి ప్రజల విశ్వాసాన్ని పొందాలని సూచించారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా వ్యాపారాన్ని అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూపర్ మార్కెట్ అధినేత రాపాక రఘు, కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు, కార్యకర్తలు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఐకేపీ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** రాఘవాపురం, బమ్మెర, పెద్దతండా బి, కోతులబాధ, దుబ్బ తండా sp, పెద్ద తండా గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య మంజుల భాస్కర్ నాయక్ ప్రారంభించారు. వైస్ చైర్మన్ మల్లారెడ్డి, సర్పంచ్ లు నల్ల పద్మ నాగిరెడ్డి, జిట్టబోయిన రమ్య ప్రశాంత్, లకవత్ తిరుపతి, అపావత్ మంజుల నరేష్, సామ మల్లయ్య, ఏపిఎం కారుపోతుల వెంకటేశ్వర్లు గౌడ్, బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, విరమనేని యాకాంతరావు, సీసీలు అనురాధ, శోభ, ఉమా, SLN ఫంక్షన్ హాల్ మేనేజర్ వినయ్, AEO రాధిక పాల్గొన్నారు.

## పెదతండ(కే)లో బడిబాట




**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** మండలంలోని పెద్దతండ (కే) లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తండాలో తిరుగుతూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యాబోధన ఉంటుందని, తమ పిల్లలను సర్కారీ బడికి పంపించాలని ప్రధానోపాధ్యాయురాలు మంజుల తెలిపారు. ప్రదర్శన నిర్వహించారు. సర్పంచి బాలాజీ, ఉపసర్పంచ్ రవీందర్, ఉపాధ్యాయులు శేషగిరిరావు, అనిల్, నవీన్ పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341